- రామమందిరం కోసం 30 ఏండ్లుగా మౌనం
- చరిత్రలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతల ఏడాది 2023
- ఫ్రాన్స్ తొలి 'గే' ప్రధానిగా గాబ్రియెల్
- లక్షద్వీప్‌లో కొత్త ఎయిర్‌పోర్టుకు చర్యలు
- మండలి బీఆర్‌ఎస్ పక్ష నేతగా సిరికొండ?

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 10.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 196 ‖ వెల (Price) రూ.6.50


చతుర్దశి

బుధవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 5-57. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 8-11 వరకు. నక్షత్రం: మూల రాత్రి 7-40 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-11 నుంచి రాత్రి 7-41 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 4-28 నుంచి తెల్లవారుజామున 5-56 వరకు. రాహుకాలం: పగలు 12-23 నుంచి పగలు 1-46 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-01 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: పగలు 1-40 నుంచి పగలు 3-10 వరకు.



## హుసాముద్దీన్‌కు అర్జున

ఇందూరు బాక్సర్‌కు ప్రతిష్ఠాత్మక అర్జున పురస్కారం దక్కింది. ఢిల్లీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా హుసాముద్దీన్ అవార్డును అందుకున్నారు. క్రికెటర్ మహ్మద్ షమీ కూడా క్రీడార్జునుడిగా నిలిచారు. సాత్విక్-చిరాగ్ జోడీ ఖేల్ రత్న అందుకున్నారు. › 14



అప్లికేషన్లు చూసి ఫోన్లు చేస్తున్నారు జాగ్రత్త!

ప్రజాపాలన దరఖాస్తుల మాటున సైబర్‌ముప్పు పొంచి ఉన్నది. దరఖాస్తుల ఆధారంగా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తున్నారు. వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ ఓటీపీ చెప్పొద్దు. దరఖాస్తుదారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఓటీపీలు రావు. కాబట్టి ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

- సైబర్ క్రైమ్ పోలీసులు జారీ చేసిన హెచ్చరిక ప్రకటన

ఏది నిజం?



సైబర్ నేరగాళ్లు ఇల్లు, పెన్షన్ ఇస్తే మంచిదేగా!

ఇల్లు లేనోళ్లు కావాలని అప్లికేషన్ పెట్టుకున్నరు. పెన్షన్ కావాలని అనుకున్నోళ్లు కూడా అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్నరు. సైబర్ నేరగాళ్లు అభయహస్తం దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఇల్లు కట్టిస్తామని అంటున్నరా? ఇబ్బందేం లేదు! పెన్షన్ ఇస్తామని చెప్తున్నారా? అలా ఇస్తే మంచిదే కదా!'

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



భట్టి మాటలు వింటే ఉన్న పైసల్ పోతయ్..

డిప్యూటీ సీఎం భట్టి మాటలు విని పొరపాటునైనా సైబర్ నేరగాళ్లకు మీ సమాచారం ఇవ్వకండి. ఓటీపీ, ఇతర బ్యాంకు వివరాలను సైబర్ నేరగాళ్లకు షేర్ చేయకండి. భట్టి మాటలు విని, అనవసరంగా డబ్బులు పోగొట్టుకోవద్దు. ప్రజల సున్నితమైన డాటా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి.

- బీఆర్‌ఎస్ నేత కేటీఆర్





సోమవారం ఓ ప్రైవేటువ్యక్తి ప్రజాపాలన దరఖాస్తులు తరలిస్తుంటే బాలానగర్ ఫ్లైఓవర్‌పై పడి దరఖాస్తులు చెల్లాచెదురు అయిన ఉదంతాన్ని మర్చిపోకముందే మంగళవారం కుత్బుల్లాపూర్‌లోనూ అలాంటి ఘటనే జరిగింది. అధికారులు ఇద్దరు ప్రైవేటు వ్యక్తులకు చెరో 200 దరఖాస్తులు ఇచ్చి పంపడం కలకలం రేపింది. అతడు దరఖాస్తులను పట్టుకెళ్లడం చూసి వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నావని ప్రశ్నిస్తే అప్లికేషన్లను ఆన్‌లైన్ చేసేందుకు ఇంటికి తీసుకెళ్తున్నానని చెప్పడంతో స్థానికులు అవాక్కయ్యారు.



## నీళ్ల బాటిల్ నిండా ప్లాస్టిక్

దాహమేస్తే లీటర్ వాటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తాం. మినరల్ అన్నదే చూస్తాం కానీ, అది 'ప్యాకేజ్డ్ గరళం' అని గుర్తించం. ఒక్కో లీటర్ వాటర్ బాటిల్‌లో 2.4లక్షల ప్లాస్టిక్ రేణువులు ఉంటాయని కొలంబియా పరిశోధకులు తాజాగా తేల్చి.. అందరి గొంతు తడారిపోయేలా చేశారు. › 9

# అంగట్లో.. మీ ఆధార్!

## బజారు పాలవుతున్న ప్రజల వ్యక్తిగత సమాచారం

## ఇండ్లకు దరఖాస్తుల కట్టలు.. ఫోన్లలో డాటా ఎంట్రీ

## ఊరంతా పంచితే రోడ్డుమీద ఉండవా?



### అప్లికేషన్లు జారి పడితే మళ్లీ తీసుకుంటాం: భట్టి

### అభయహస్తం దరఖాస్తుల పక్కదారి, డాటా దుర్వినియోగంపై డిప్యూటీ సీఎం వెటకారం

### చిన్న ఘటన అంటూ కప్పిపుచ్చుకునే యత్నం

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): అభయహస్తం దరఖాస్తులను ఊరంతా పంచినప్పుడు రోడ్ల మీద కాకపోతే ఎక్కడ కనబడతాయంటూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. జారి పడితే తీసి మళ్లీ తీసుకుంటారు? ఏముంది ఆడ? అని చెప్పుకొచ్చారు. మంగళవారం ఆయన సచివాలయం మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులను ర్యాపిడో బైక్‌పై తరలిస్తుండగా హైదరాబాద్ బాలానగర్ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయిన అంశాన్ని మీడియా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని రావడంతో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దానిని చిన్న అంశంగా చూపేందుకు ప్రయత్నించారు. తొలుత అసలు అలాంటి ఘటనే జరగలేదన్నట్టుగా వ్యవహరించారు. ఈ వ్యవహారంలో జీహెచ్‌ఎంసీకి చెందిన నోడల్ అధికారిని సస్పెండ్ చేసిన విషయాన్ని మీడియా ప్రస్తావించగా.. తప్పు › 11వ పేజీలో

సర్కారుకు అప్పగించిన అభయహస్తం దరఖాస్తులు నడిరోడ్డుపై ప్రత్యక్షమవడం చిన్న విషయం కాదు. పౌరుల వ్యక్తిగత సమాచారం బజారుపాలైనట్టే! ముక్కూమొహం తెలియని ప్రైవేటు వ్యక్తుల చేతికి 1.25 కోట్ల మంది ఆధార్ నంబర్లు, రేషన్‌కార్డు డాటా, మహిళల ఫొటోలు, ఫోన్‌నంబర్లు దొరుకుతుంటే వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఎక్కడున్నట్టు? పౌరుల డాటాకు ప్రభుత్వం ఇచ్చే గ్యారెంటీ ఏది?

- ప్రజాపాలన అప్లికేషన్ల కంప్యూటరీకరణ ప్రైవేటుకు
- హయత్‌నగర్ ఫారాలు బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రత్యక్షం
- ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఆధార్, రేషన్‌కార్డు వివరాలు
- దాంతో ఎవరికైనా సిమ్!.. ఏ నేరమైనా మీరే బాధ్యులు!
- ఆధార్ నంబర్‌తో బ్యాంకు ఖాతాలు లూటీ చేసే చాన్స్
- ఫొటోలతో మహిళల వ్యక్తిగత డాటా గోప్యతపై ఆందోళన
- లోపాలను కప్పి పుచ్చుకునేందుకు అధికారులపై వేటు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 9 (నమస్తే తెలంగాణ): భవిష్యత్తులో భూములు, బంగారం కాదు.. డాటా (వ్యక్తిగత సమాచారం) అనేది వీటికంటే అత్యంత విలువైనది అని సైబర్ నిపుణులు చెప్తున్న మాటలు. ఓ విధంగా ఇవి హెచ్చరికలు. అందుకే వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంపిణీ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు పదేపదే సూచిస్తున్నారు. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు చిన్న ఏమరపాటును అదునుగా చేసుకొని వ్యక్తిగత డాటా ఆధారంగా కేవలం ట్రై పోలీస్ కమిషనరేట్ల › 11వ పేజీలో



### గుదిబండగా 5 గ్యారెంటీలు

- అమలు ఆర్థికంగా భారం
- ఖర్చు తగ్గింపునకు స్కీమ్ రూల్స్‌లో మార్పులు చేసే యోచనలో ఉన్నాం
- కర్ణాటక సీఎం ఆర్థిక సలహాదారు బసవరాజ్
- కాంగ్రెస్ హామీలతో అభివృద్ధి ఆగిపోవచ్చని ఆందోళన › 9

## ఒకరిపై వేటు.. మరొకరికి నోటీసు

- 'నమస్తే తెలంగాణ' కథనంతో జీహెచ్‌ఎంసీలో తీవ్ర ప్రకంపనలు › 11
- 'రోడ్డెక్కిన ప్రజాపాలన'పై ఉలికిపాటు
- దరఖాస్తులు రోడ్డుపై పడిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాం: జడ్సీ పంకజ

నమస్తే ఎఫెక్ట్



## పులి మీద కుట్ర..!

కుమ్రం 'పులి' కథలో మరో ట్విస్ట్..! ఆసిఫాబాద్ జిల్లా దరిగాం అడవుల్లో నాలుగురోజుల్లో రెండు పులుల కళేబరాలు దొరకడంపై భిన్న వాదనలు వినిపించాయి. ఘర్షణపడటం వల్లే రెండు పులులు చనిపోయాయని తొలుత భావించిన అధికారులు.. తాజాగా విష ప్రయోగం వల్లే మృత్యువాత పడినట్టు గుర్తించారు. › 3




## కొడుకును చంపి.. బ్యాగులో కుక్కి

ఆమె ఓ వ్యాపారవేత్త. ఓ కంపెనీకి సీఈవో. గోవా ట్రిప్‌లో ఏం జరిగిందోకానీ తన 4ఏండ్ల కొడుకుని చంపి బ్యాగులో కుక్కి సొంతూరు బెంగళూరు బయల్దేరింది. హోటల్ గదిలో రక్తపు మరకలకుతోడు ఇద్దరు వచ్చి, ఒక్కరే వెళ్లడం అనుమానాల్ని రేకెత్తించింది. పోలీసులు ఆరా తీస్తే మదరే మర్డరర్ అని తేలింది. › 9



## గుట్టు వీడిన గుడ్డి ప్రేమ!

ఏ లాజిక్‌కూ అందనిది ప్రేమ. ఎప్పుడు ఎలా పుడుతుందో.. ఎవరితో ప్రేమలో పడతారో తెలీదు. అందుకే ప్రేమ గుడ్డిది అంటారు పెద్దలు. అయితే ప్రేమ గుడ్డితనానికి ఓ శాస్త్రీయ కారణం ఉందని తేల్చారు ఆస్ట్రేలియా పరిశోధకులు. తప్పంతా 'లవ్ హార్మోన్'గా పేరున్న ఆక్సిటోసిన్‌దేనని డీకోడ్ చేశారు. › 9




› 12


## ప్రయాణికులకు ఇండిగో షాక్

ముందు వరుస సీట్ల కోసం 2వేల వరకు అదనపు చార్జీలు

## నీట్ పీజీ పరీక్ష జూలై 7న › 9



మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వేదికపై పార్టీ నేతలు హరీశ్, పువ్వాడ అజయ్ తదితరులు






# కాంగ్రెస్‌ది కాలయాపనే

## హామీల అమలుపై చిత్తశుద్ధి లేని రాష్ట్ర సర్కార్.. పాలనాపోకడలే నిదర్శనం: కేటీఆర్

- ప్రతి పనికి వందరోజుల గడువు అంటున్నరు..
- ప్రజల్లో ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత మొదలైంది
- తెలంగాణకు గళం, బలం, దళం బీఆర్‌ఎస్ పార్టీయే
- బీఆర్‌ఎస్ విపక్షంలో ఉంటే కాంగ్రెస్‌కు ప్రమాదమే
- 2 నెలలకోసారి పార్టీ కమిటీల సమావేశం: కేటీఆర్
- వంద రోజుల గడువు దాటాక ప్రజలే కాంగ్రెస్ పార్టీపై చీటింగ్ కేసులు పెడతారు : హరీశ్

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖమ్మం బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఒకే ఒక్క బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గెలిచినా లోక్‌సభ స్థానాన్ని బీఆర్‌ఎస్ కైవసం చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ, ఈసారి కూడా అదే చరిత్రను పునరావృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించారు. లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు అంతా బీఆర్‌ఎస్‌దేనని చెప్పారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని › 2వ పేజీలో

### హామీలపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

- సర్కారు రాగానే చేస్తామన్న రుణమాఫీ ఏమైంది?
- 4 వేల పింఛన్, ఉచిత కరెంటు, రైతుబంధు ఎక్కడ?
- హామీలు అడిగితే ఉలిక్కిపడుతున్న కాంగ్రెస్ నేతలు
- బీఆర్‌ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు
- బీఆర్‌ఎస్ సర్కారు లేనిలోటు కనిపిస్తున్నది: వద్దిరాజు
- లోక్‌సభ ఎన్నికల్లో గులాబీదే జయభేరి: పువ్వాడ › 2

## స్కిల్ డెవలప్‌మెంటుకు ఊతమివ్వండి

- గోద్రెజ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో రియల్, ఫర్నిచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో వ్యాపార అవకాశాలు పుష్కలమని వెల్లడి › 10
- స్కూళ్లలో మొబైల్ టాయిలెట్లు నిర్మిస్తాం: కోకాకోలా

## ధరణిపై అధ్యయన కమిటీ

పోర్టల్ సమస్యలపై నలుగురు సభ్యులతో ఏర్పాటు › 11

## 'కాళేశ్వరం'పై విజిలెన్స్ సోదాలు

- జలసౌధలో 30 మంది అధికారుల బృందం రోజంతా తనిఖీలు › 2
- రాష్ట్రంలో 12 చోట్ల ఏకకాలంలో సోదాలు